శివాలయాలకు పోటెత్తిన భక్తులు


నేరేడుచర్లలోని శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


మేళ్లచెరువు : శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

నేరేడుచర్ల : కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలోని శివాలయం, మండలంలోని సోమప్ప ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా సోమప్ప ఆలయంలో అలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, నేరేడుచర్లలోని అన్నపూర్ణవిశ్వేశ్వరస్వామి (శివాలయం) ఆలయంలో అర్చకులు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ, దిర్శించర్లలోని శివాలయంలో అర్చకులు ఫణికుమార్‌శర్మ శివుడికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వేకువజామున పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

మేళ్లచెరువు శివాలయంలో పూజలు

మేళ్లచెరువు : కార్తీకమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే భక్తులు ఆలయానికి తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయంలో పుణ్యావచనం, పంచామృతాభిషేకాలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఆలయంలో భక్తులు అన్నదానం చేశారు. ఆలయ మేనేజర్‌ కొండారెడ్డి, అర్చకులు శివ విష్ణువర్ధన్‌ శర్మ, ధనుంజయ శర్మ భక్తులు పాల్గొన్నారు.

భీమలింగేశ్వరస్వామి ఆలయంలో..

హుజూర్‌నగర్‌ : కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా పట్టణంలోని శ్రీపార్వతీ భీమలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. వేకువజామునే ఆలయానికి వచ్చి దీపాలు వెలిగించారు. ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, నీరాజన మంత్రపుష్పం తీర్థప్రసాదాల వినియోగం గావించారు. పూజారులు, అధికారులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.


నేరేడుచర్ల : సోమప్ప ఆయంలో పూజలు చేస్తున్న అర్చకులు, భక్తులు


హుజూర్‌నగర్‌ : పూజల్లో పాల్గొన్న భక్తులు

‘సాక్షి’ స్పెల్‌బీ పరీక్షకు విశేష స్పందన


పరీక్షకు హాజరైన విద్యార్థులు

కోదాడరూరల్‌ : విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో గల తేజ స్కూల్‌ విద్యార్థులకు సోమవారం సాక్షి మీడియా ఆధ్వర్యంలో నిర్వహించినన ఇంగ్లిష్‌ స్పెల్‌బీ పరీక్షకు విశేష స్పందన లభించింది. ఈ పోటీల్లో 34 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌ వి.రమాదేవి మాట్లాడుతూ.. ఈ పోటీలతో విద్యార్థులకు ఇంగ్లిష్‌పై అవగాహన పెరుగుతుందన్నారు. సాక్షి మీడియా ఆధ్వర్యంలో గత కొన్ని ఏళ్లుగా ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశ్వరి, సిజికుమార్, విద్య, హేమలత ఉన్నారు.

ఎస్‌పీఆర్‌ గురుకుల్‌ పాఠశాలలో..

కోదాడ : పట్టణంలోని గుడిబండ రోడ్డులో గల ఎస్‌పీఆర్‌ గురుకుల్‌ పాఠశాలలో సోమవారం ‘సాక్షి’ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆంగ్లభాషలో స్పెల్‌బీ పరీక్ష పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

జిల్లా స్థాయిలో విజయం సాధిస్తా



‘సాక్షి’స్పెల్‌ బీ ప్రాథమిక పరీక్ష రాయడం ఆనందంగా ఉంది. పరీక్ష బాగా రాసా. జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవుతానని అనుకుంటున్నా. జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించడానికి కృషి చేస్తా.

– నమిత్‌సాయి, 7వ తరగతి, ఎస్‌పీఆర్‌ గురుకుల్‌ స్కూల్, కోదాడ

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థికి అభినందన


అభినందిస్తున్న వరప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు

కోదాడరూరల్‌ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడిబండ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కందరబోయిన రూపశ్రీ ఇటీవల ఆలేరులో నిర్వహించిన కబడ్డీ పోటీలో ప్రతిభ చూపి అండర్‌– 14 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. సోమవారం విద్యార్థిని ఆయన అభినందించి మాట్లాడారు. విద్యార్థిని క్రీడల్లో ప్రోత్సహిస్తున్న పీడీ పార్వతి, ఉపాధ్యాయులను అభినందించారు. హెచ్‌ఎం విమలకుమారి, ఉపాధ్యాయుల ఉన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం


ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శాంతి కల్యాణం జరిపారు. శ్రీఅభయాంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. దాతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

హుజూర్‌నగర్‌రూరల్‌ : వరి ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి డిమాండ్‌ చేశారు. సోమవారం మండలంలోని లింగగిరిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైస్‌ మిల్లుల్లో అమ్ముకుంటున్న సన్న, దొడ్డు రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ వర్తింపజేయాలని డిమాండ్‌చేశారు. మిల్లర్లు ఒక ట్రాక్టర్‌ లోడు ధాన్యానికి 50 కేజీల నుంచి 70 కేజీల వరకు తరుగు తీస్తూ రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి కేజీల తరుగు తీస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. సమావేశంలో బీఆర్‌ఎస్‌ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌ నబి, మాజీ సర్పంచ్‌లు అన్నెం శిరీషాకొండారెడ్డి, గుజ్జుల సుజాతాఅంజిరెడ్డి, సైదేశ్వరరావు, షేక్‌ అలీపాషా, పరుశురాం, మునీర్‌ పాల్గొన్నారు.

సాయి ఆలయ వార్షికోత్సవం ప్రారంభం


పూజల్లో పాల్గొన్న భక్తులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం 23వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మందిరంలో వేకువజామున కాకడ హారతి, ఏకాహం, అభిషేకాలు, ప్రత్యేక పూజలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ కోశాధికారి బుస్సా మహేష్, సులోచన దంపతులు ఆలయానికి పంచలోహాలతో తయారు చేసిన పలు విగ్రహాలను పూజారి రాజశేఖర్‌శర్మకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రేపాల పురుషోత్తం, కార్యదర్శి ఎంవీ రమణ, డి.శ్రీనివాసరావు, ఉపేందర్, అప్పారావు, బాలాజీనాయక్, చిల్లంచర్ల సత్యనారాయణ, ఉషారాణి, విజయ్, ఉష, దయాకర్, సూర్యప్రకాషరావు, సీహెచ్‌.వెంకటేశ్వర్లు, సైదులు, భక్తులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

నడిగూడెం : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని స్థానిక ప్రభుత్వ జూనియర్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ డి.విజయనాయక్‌ అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్‌ యూనిట్‌ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఉపేందర్‌ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో జ్ఞానం పొందాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్‌ ప్రోగ్రాం అధికారి కర్నాటి శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నగర సంకీర్తన


నగర సంకీర్తనలో అయ్యప్ప మాలధారులు, భక్తులు

గరిడేపల్లి : కార్తీక మాసం సందర్భంగా మండలంలోని పొనుగోడు గ్రామంలో శ్రీఅయ్యప్ప దీక్ష స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు మంగళహారతులు, జల బిందెలతో స్వాగతం పలికారు.

రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి నుంచి హుజూర్‌నగర్‌ మండలం వేపలసింగారం వరకు నూతన రోడ్డు మంజూరు చేయించాలని మఠంపల్లి మండల కాంగ్రెస్‌ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్‌రెడ్డి, సిగారపు సైదులు, బచ్చలకూరి బాబు కోరారు. ఈమేరకు సోమవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

ఇరువురి మహిళల మధ్య ఘర్షణ

నేరేడుచర్ల : వివాహేతర సంబంధం నెపంతో ఇరువురు మహిళల మధ్య సోమవారం ఘర్షణ జరిగింది. ఈ సంఘటన నేరేడుచర్లలో చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్‌ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన తంతేనపల్లి రవీందర్, నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన సిరికొండ శ్రీలక్ష్మిలు కలిసి నేరేడుచర్లలోని జాన్‌పహాడ్‌ రోడ్డులో మినరల్‌ ఆర్వో ప్లాంటు దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. వీరి ఇరువురి మధ్య అక్రమ సంబంధం ఉందనే నెపంతో రవీందర్‌ భార్యతో పాటు ఆమె కుటుంబ సభ్యులు నేరేడుచర్లలోని రాఘవేంద్ర కాలనీలో శ్రీలక్ష్మిపై దాడి చేశారు. దీంతో ఇరువురి మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఒకరిపై ఒకరు నేరేడుచర్ల పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు విచారణ జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

సమస్యల పరిష్కారమే అజెండా

హుజూర్‌నగర్‌ : ప్రజా సమస్య పరిష్కారమే అజెండాగా పోరాడిన ఏకైక పార్టీ సీపీఐ అని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్‌ సభ్యుడు యల్లావుల రాములు, సీనియర్‌ నాయకుడు ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మామిడి వెంకయ్య అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. సీపీఐ వంద ఏళ్ల వసంతోత్సవాలను వాడవాడలా నిర్వహించాలని కోరారు. ఈనెల 9న పట్టణంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దొంతగాని సత్యనారాయణ, నాయకులు గుండా రమేష్, జక్కుల రమేష్, సోమగాని కృష్ణ, వెంకన్న, వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలి

హుజూర్‌నగర్‌ : జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్‌ (టీజేఏ) వ్యవస్థాపకుడు, ఎన్‌యుజే (ఐ) మాజీ జాతీయ అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్‌ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్‌లతో సంబంధం లేకుండా ప్రతి జర్నలిస్టుకు టీజేఏ అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో టీజేఏ రాష్ట్ర, జిల్లా నాయకులు రమణారావు, షేక్‌ సైదా, రాజేంద్రనాథ్, నీలకంఠం, ఖాసీం, ఖలీల్‌ అహ్మద్, రఫీ, ఫెరోీ, వాసు, శేఖర్, నాగస్వామి, సురేష్, మగ్బుల్‌ పాషా, మధుసూదన్, రవీంద్ర, వెంకటేశ్వర్లు, నాగేంద్రచారి, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

నేలకొరిగిన పంటల పరిశీలన


నెలవాలిన పైరును పరిశీలిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్‌ : వర్షానికి వరిపైరు నెలవాలి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం అందించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్‌ ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. సోమవారం అమరవరంలో వర్షానికి నెలావాలి నీటిలో మునిగిన వరిపైరును రైతులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులు తెనే సీతారాములు, తోట సైదయ్య, పార్టీ నాయకులు షేక్‌ ఖాసీం, సైదా, అరవింద్, నర్సింహారావు, బాల సైదులు తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

మిత్రుల చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

మునగాల : మండల కేంద్రానికి చెందిన షేక్‌ బాలేమియా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్నాడు. మునగాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1985లో బాలేమియాతో పాటు పదవ తరగతి కలిసి చదువుకున్న మిత్ర బృందం సోమవారం అతనికి రూ.21వేల ఆర్థికసాయం అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చందా శ్రీనివాసరావు, లెనిన్, కందిబండ ఉపేందర్, సుంకర రమేష్‌బాబు, ఈగ సంపత్‌కుమార్‌ పాల్గొన్నారు.

బేతవోలు శివాలయం నూతన కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామంలో గల శివాలయం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా దొంగరి కోటేశ్వరరావు, సభ్యులుగా సాయిలి నవీన్, శ్రీశైలం, దొంగరి నాగేశ్వరరావు, బెజవాడ వినోద్, శ్రీనివాస్‌గౌడ్, పిచ్చిరెడ్డి, మల్లికార్జున్, రాంబాబు, లింగయ్య, ఆనందరావు , రామారావులు నియమితులయ్యారు.

హనుమాన్‌ ఆలయానికి ఎకరం భూమి విరాళం


ఆలయ కమిటీకి కౌలు నగదు అందజేస్తున్న విశ్వనాథం భార్య సీతారత్నం

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్‌ ఆలయానికి మునగాలకు చెందిన హనుమాన్‌ భక్తుడు పెనుగొండ విశ్వనాథం జ్ఞాపకార్థం ఆయన సతీమణి సీతారత్నం ఎకరం భూమిని విరాళంగా ఇచ్చారు. ఎకరం భూమి తాలూకు కౌలు నగదు రూ.15వేలను కార్తీక మాసం సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు తూముల వీరస్వామి, కార్యదర్శి గంధం అంజయ్యకు విశ్వనాథం భార్య సీతారత్నం , కుటుంబసభ్యులు అందజేశారు.

మెరిట్‌ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత


ప్రోత్సాహక బహుమతులతో విద్యార్థులు

నేరేడుచర్ల : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డు గణిత అధ్యాపకుడు ముడుంబై రామానుజాచార్యులు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి మంగతాయరు సోమవారం నేరేడుర్లలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్‌ ప్రిన్సిపాల్‌ వెంకటరమణ మాట్లాడుతూ.. కళాశాలలో గణిత శాస్త్రం అధ్యాపకుడిగా పనిచేసిన రామానుజాచార్యులు గత ఏడాది మృతి చెందారని, ఆయన జ్ఞాపకార్థం కళాశాలలో ఇంటర్‌లో అన్ని గ్రూప్‌లలో ఉత్తమ ఫలితాలు సాధించిన 8 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున ప్రోత్సాహకాలు అందజేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మద్దిమడుగు నరేందర్, నర్సింహాచారి, అంజయ్య, గణేష్, అపర్ణ, వీరేష్‌ సిబ్బంది ఉన్నారు.

చెడు వ్యసనాల బారిన పడొద్దు

గరిడేపల్లి : యువత చెడు వ్యసనాల బారిన పడొద్దని ఎస్‌ఐ చలిగంటి నరేష్‌ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో సైబర్‌ నేరాలు, గంజాయి, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసు కళా బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్‌ మోసాలకు గురికావద్దని తెలిపారు. గంజాయి తరలించిన, సేవించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కానిస్టేబుల్‌ వెంకటేశ్వర్లు, కళా బృందం ఇన్‌చార్జ్‌ ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

రేషన్‌ బియ్యం పట్టివేత

గరిడేపల్లి : మండలంలోని రాయినిగూడెం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఆరు క్వింటాల రేషన్‌ బియ్యాన్ని సోమవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ చలిగంటి నరేష్‌ తెలిపిన వివరాల ప్రకారం.. రాయినిగూడెంలో రేషన్‌ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం అందడంతో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రేషన్‌ బియ్యం అక్రమంగా దాచిన హుజూర్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్‌ గుంజ వెంకన్న, గుంజ వీరబాబులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

మాజీ మంత్రి జానారెడ్డి పరామర్శ


దొడ్డా నారాయణరావును పరామర్శిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి

చిలుకూరు : చిలుకూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డా నారాయణరావును సోమవారం మాజీ మంత్రి జానారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆనాటి రాజకీయాల గురించి కొద్దిసేపు చర్చించారు. అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీకి నారాయణరావు ఎనలేని కృషి చేశారని, అలాంటి వ్యక్తి అడుగు జాడల్లో నేటి తరం నడవాలని అన్నారు. నారాయణరావు సతీమణి సక్కుభాయమ్మ మృతి బాధాకరమని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్‌ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, పార్టీ సీనియర్‌ నాయకులు సాముల శివారెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు


సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీసీఐ అధికారి దినేష్‌ టెలీ

హుజూర్‌నగర్‌ (చింతలపాలెం) : పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్ర అధికారి దినేష్‌ టెలీ అన్నారు. సోమవారం చింతలపాలెంలోని కాటమ్‌ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ ప్రాంతంలో పండించిన పత్తిని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. పత్తిలో తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉన్న పత్తినే కొనుగోలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి శ్రీధర్, నందిరెడ్డి ఇంద్రారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రామారావు పదవి నుంచి తప్పుకోవాలి


కోదాడ రూరల్‌ ఎస్‌ఐకు ఫిర్యాదు చేస్తున్న కొమరబండ గ్రామ మాదిగ కులస్తులు

కోదాడరూరల్‌ : ఓ యూట్యూబ్‌ ఛానల్‌లో మాదిగలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ వంగవీటి రామారావు తన పదవి నుంచి తప్పుకోవాలని కొమరబండ మాదిగ కులస్తులు డిమాండ్‌ చేశారు. ఈమేరకు సోమవారం పట్టణంలోని రంగా థియేటర్‌ సెంటర్‌లో ధర్నా నిర్వహించి రామారావును దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయన ఎంపీపీగా ఉన్న సమయంలో మాదిగలకు చదువులేనందున మాలలకు ఉద్యోగాలు ఇచ్చినట్లు మాట్లాడారన్నారు. ఆయన హయాంలో ఇప్పించిన ఉద్యోగాలపై విచారణ జరిపించాలని అన్నారు. ఆయన మాటలతో మాదిగ జాతి మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. అనంతరం డీఎస్పీ కార్యాలయంలో, రూరల్‌ ఎస్‌ఐకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ కులపెద్దలు దేవపంగు ప్రసాద్, మత్స్య సహకార సంఘం వైస్‌ చైర్మన్‌ దేవపంగు ముత్తయ్య, సూరపల్లి నరేష్, వికిల్, నవీన్, గోపి, హుషాన్, భాగ్యరాజ్, నాగార్జున, అనిల్, అశోక్, రవి తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్టు అమానుషం


హుజూర్‌నగర్‌రూరల్‌ : అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు

హుజూర్‌నగర్‌రూరల్‌ : పెండింగ్‌ బిల్లులు విడుదల చేయాలని సెక్రటేరియట్‌ ముట్టడికి వెళ్తున్న తాజా మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం అమానుషమని తాజా మాజీ సర్పంచ్‌ అద్దంకి సైదేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల మాజీ సర్పంచ్‌లను పోలీసులు హైదరాబాద్‌కు వెళ్లకుండా హుజూర్‌నగర్‌లో ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌ గల్లా సైదులు, అన్నెం కొండారెడ్డి, షేక్‌ అలీపాషా, కీత ధనమూర్తి, తదితరులు ఉన్నారు.

చిలుకూరు : తమ పెండింగ్‌ బిల్లులు చెల్లించాలని డిమాండ్‌ చేస్తూ హైదరాబాద్‌లో సోమవారం మాజీ సర్పంచ్‌లు నిర్వహించ తలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా చిలుకూరు మండలంలోని మాజీ సర్పంచ్‌లను సోమవారం పోలీసలులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు తమ్మనబోయిన శంకర్, సందలాల్, రవి, వేనేపల్లి ఉపేందర్, చిన రాములు తదితరులు ఉన్నారు.

నేరేడుచర్ల : గ్రామ పంచాయతీల పెండింగ్‌ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్‌ చేస్తూ సోమవారం సీఎం కార్యాలయం ముట్టడి నేపథ్యంలో మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌ చేసి పోలీస్‌ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో సర్పంచ్‌ల ఫోరం నాయకుడు పల్లెపంగు నాగరాజు, మాజీ సర్పంచ్‌లు సుంకర శ్రీరామ్మూర్తి, వేముల అనంత్‌రెడ్డి, హుస్సేన్, నాగు ఉన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం


ఏఐటీయూసీ జెండా ఎగురవేస్తున్న మేకల శ్రీనివాసరావు

గరిడేపల్లి : మండల కేంద్రంలో ఆల్‌ ఇండియా ట్రేడ్‌ యూనియన్‌ కాంగ్రెస్‌ (ఏఐటీయూసీ) 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జెండాను రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 105 ఏళ్లుగా కార్మిక లోకానికి అండగా ఏఐటీయూసీ అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బెజ్జం రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎడవెల్లి వెంకటేశ్వర్లు, కార్పెంటర్‌ యూనియన్‌ అధ్యక్షుడు అప్పాచారి, తిరపయ్య, సీహెచ్‌.శ్రీను, పి.ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, సురేష్, రవి, నాగయ్య, దిద్ది రమణయ్య, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మహిళకు రక్తదానం

హుజూర్‌నగర్‌ : పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఓ మహిళ పేషెంట్‌కి గర్భసంచి ఆపరేషన్‌ నిమిత్తం రక్త అవసరం కావడంతో జనచైతన్య ట్రస్ట్‌ సభ్యులను సంప్రదించారు. సోమవారం ట్రస్ట్‌ సభ్యులు.. బూడిద కిషోర్‌తో మాట్లాడి రక్తదానం చేయించారు. ట్రస్ట్‌ సభ్యులు సాయి, శివశంకర్‌ పాల్గొన్నారు.

ఇంటింటికీ స్టిక్కర్‌ ప్రక్రియ పరిశీలన

మఠంపల్లి : సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మఠంపల్లి మండల కేంద్రంలోని కాలనీలో సోమవారం చేపట్టిన ఇంటింటికి నంబర్‌ కలిగిన స్టిక్కర్లు వేసే ప్రక్రియను ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్‌ పరిశీలించారు. ఆయన వెంట జూనియర్‌ అసిస్టెంట్‌ మట్టయ్య, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలి

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌ గోసుల రాజేష్‌ సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో డీసీసీబీ చైర్మన్‌ కుంభం శ్రీనివాసరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కాగితరామచంద్రాపురం సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని ఆయనను కోరారు. ఆయన వెంట జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్‌ కొండ సైదయ్య, మునగాల పీఏసీఎస్‌ చైర్మన్‌ కందిబండ సత్యం ఉన్నారు.

5న ఖమ్మంలో గిరిజన సమ్మేళనం

మఠంపల్లి : ఖమ్మం పట్టణంలోని భక్తరామదాసు కళా క్షేత్రంలో ఈనెల 5 తేదీన జరిగే రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనం, 6న నిర్వహించే తరగతులను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మాళోతు బాలునాయక్‌ కోరారు. సోమవారం మఠంపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హరియా, శంభయ్య, రాము, తదితరులు ఉన్నారు.

దాతల సహకారంతో అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని అయ్యప్ప దేవాలయం ఆవరణలోని అన్నదాన వితరణ కేంద్రంలో సోమవారం 190 మంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్‌ తడకమళ్ల శ్రీను గురుస్వామి తెలిపారు. ఈ అన్నదానానికి మునగాల గ్రామానికి చెందిన తోట కోటేశ్వరరావు –రమాదేవి, వల్లోజు గుర్వయ్య –జ్యోతి దంపతులతో పాటు నారాయణగూడెం గ్రామానికి చెందిన గోపిరెడ్డి భీంరెడ్డి –ప్రీతి, తాడువాయి గ్రామానికి చెందిన నిమ్మల నరేష్‌ –స్వాతి దంపతులు సహకరించినట్లు తెలిపారు. గురుస్వాములు పెంటకొట్టు సురేష్, కొమ్ము ఈదారావు, వెంకన్న, దాతలు, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

గోశాలకు పశుగ్రాసం అందించాలి

కోదాడ : కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులో ఉన్న తిరుపతమ్మ ఆలయం పరిధిలో గల గోశాలలో ఆవులకు వరిగడ్డి అవసరమని, దాతలు ముందుకొచ్చి పశుగ్రాసం అందించాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారి సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

డాక్టర్‌ సోమిరెడ్డికి నివాళి

హుజూర్‌నగర్‌ : పట్టణానికి చెందిన దివంగత డాక్టర్‌ సోమిరెడ్డి వర్ధంతిని సోమవారం ఆయన శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి ఆర్చి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొప్పోజు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, కె.ఏడుకొండలు, బి.సుధాకరాచారి, ఆర్‌.సంజీవరావు, రమేష్, ఉపేందర్, శ్రీ ను, వై. రాములు, అమర్‌నాథ్‌రెడ్డి, జి.రమేష్, కె.శ్రీ టనివాస్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

హుజూర్‌నగర్‌ : పట్టణంలోని రామాలయం, రెడ్డిబజార్, గోవిందపురంలలో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, సభ్యులు వంగాల మహేష్, విజయ, శైలజ, నరసింహారావు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో గోవర్ధన పూజ

హుజూర్‌నగర్‌ : పట్టణంలోని రామాలయంలో సోమవారం హరే కృష్ణ సత్సంగం, గోవర్ధన పూజ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరే కృష్ణ సత్సంగం నిర్వాహకుడు రాధా కన్నయ్య ప్రభుజీ మాట్లాడుతూ.. హిందూధర్మం ప్రాముఖ్యతను వివరించారు. భక్తులచే కార్తిక దీపారాధన చేయించారు. కార్యక్రమంలో నిర్వాహకులు కె.రమేష్, కవిత, సాత్విక్, ప్రముఖులు ఎస్‌వీఎస్‌ ఆచార్యులు, జగ్గయ్యాచార్యులు, గుండా రమేష్, కాంతయ్య, లక్ష్మణ్, రాము, శ్రీను, సతీష్, గోపి, రఘురాములు, పద్మ, సుజాత, వెంకటలక్ష్మి భక్తులు పాల్గొన్నారు.